సూర్య
www.suryaa.com
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా
శుక్రవారం,13 డిసెంబర్ 2024



# రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి




**– కాతేరు గ్రామంలో రెవెన్యూ సదస్సులో పాల్గొన్న ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చియ్య చౌదరి**

**రాజమహేంద్రవరం రూరల్, మేజర్ న్యూస్ :** ప్రజల భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని, ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి ప్రజలకు సూచించారు.

గురువారం కాతేరు గ్రామంలో పంచాయతీ వద్ద నిర్వహించిన రెవెన్యూ సదస్సు కార్యక్రమానికి రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామస్థాయిలో భూముల సమస్యలను పరిష్కరించేందుకు ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. గత ప్రభుత్వ హయాంలో అనేక ప్రభుత్వ స్థలాలను మరియు ప్రైవేటు స్థలాలను కబ్జా చేశారని వాటన్నిటిని ఈ రెవెన్యూ సదస్సులు ద్వారా గుర్తించి అర్హులకు న్యాయం చేస్తామని తెలిపారు. రెవెన్యూ సదస్సుల్లో ప్రజలు ఇచ్చిన అర్జీలలో పరిష్కరించదగినవి వెంటనే పరిష్కరిస్తామన్నారు. తక్షణమే పరిష్కరించలేనివి పరిశీలించి 45 రోజుల్లో తప్పక పారిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ వేదవల్లి, మండల తెదేపా అధ్యక్షులు మత్సేటి ప్రసాద్, గంగిన హనుమంతరావు, నున్న కృష్ణ, ప్రత్యేక అధికారి జ్యోతి, ఎమ్మార్వో కుమార్ బాబు, బిక్కిన సాంబశివరావు, గంగిన తిరుమల రావు, గంగిన నాని, గంగిన జాహ్నవి తదితరులు పాల్గొన్నారు.

# రాజమహేంద్రవరం విమానాశ్రయం అభివృద్ధికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తా

- ఇండిగో విమాన సర్వీస్ ఉదయం 9.00 గంటలకు మధురపూడి విమానాశ్రయానికి చేరుకుంది
- నియమాలను అనుసరించి ఎయిర్ బస్‌కు నీటిని వెదజల్లి స్వాగతం పలకడం జరిగింది
- 2014లో దేశంలో 74 విమానాశ్రయాలు ఉంటే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ. సారధ్యంలో గత పదేళ్ళలో 158కి పెంచుకున్నాం
- రాబోయే ఐదేళ్లలో మరో 50 ఏర్పోర్టులు నిర్మాణ దిశగా చర్యలు
- రాజమహేంద్రవరం నుండి న్యూఢిల్లీ వరకు నూతన ఎయిర్ బస్సును ప్రారంభించిన..
- కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు



**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ :** రాజమహేంద్రవరం విమానాశ్రయం అభివృద్ధికి పూర్తి సహాయ సహకారాలు అందించడం జరుగుతుందని కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. గురువారం రాజమహేంద్రవరం (మదురుపూడి) విమానాశ్రయం నుండి న్యూఢిల్లీ వరకు ప్రయాణించే నూతన ఎయిర్ బస్సును కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాజమండ్రి పార్లమెంట్ సభ్యులు దగ్గుబాటి పురందేశ్వరి , కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగేళ్ల ఉదయ్ శ్రీనివాస్, రుడా చైర్మన్ వెంకట రమణ, ఎమ్మెల్యేలు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, ఆదిరెడ్డి వాసు, బత్తుల బలరామ కృష్ణ, జ్యోతుల నెహ్రూ, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, మద్దిపాటి వెంకటరాజు, ముప్పిడి వెంకటేశ్వరరావు, జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు, ఎపిడీ ఎస్. జ్ఞానేశ్వర్‌లతో కలిసి విమాన నూతన సర్వీసును ప్రారంభించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ రాజమహే ంద్రవరం నుంచి ఢిల్లీకి నూతనంగా నేరుగా విమాన సౌకర్యాన్ని కల్పించడం చాలా సంతోషంగా ఉందన్నారు. రాజమండ్రి ప్రజల చిరకాల వాంఛ.. ఢిల్లీకి నూతన విమాన సర్వీస్ ప్రారంభ సమయంలో నేరుగా ఢిల్లీ నుంచి ఇక్కడికి వచ్చి మీతో ఈ సంతోషాన్ని పాలుపంచుకొని ప్రారంభించుకోవడం జరుగుతుందన్నారు.ఎన్డీఏ కూటమిలో ప్రధానమంత్రి నేతృత్వంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి కట్టుగా పనిచేస్తూ అభివృద్ధి కోసం ముందుకు నడుస్తున్నాయన్నారు. ఆంధ్రప్రదేశ్ లో నూతన ఎయిర్ పోర్టులకు ప్రతిపాదనలు, ఇప్పటికే ఉన్న ఎయిర్పోర్టులకు మౌలిక సదుపాయాలు, విమానాశ్రయాలు నుండి ఇతర ప్రాంతాలకు కనెక్టివిటీ ఏర్పాటు చేసి అభివృద్ధి దిశగా సాగుతున్నామన్నారు.స్థానిక ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి అభ్యర్ధన మేరకు దేశ రాజధాని ఢిల్లీకి ఈరోజు ఎయిర్ బస్ సర్వీసులు ప్రారం భించుకుంటున్నామన్నారు. అదేవిధంగా డిసెంబర్ ఒకటో తేదీన రాజమండ్రి నుండి వాణిజ్య కేంద్రమైన ముంబాయికి నేరుగా విమానయాన సర్వీసు ప్రారంభించుకున్నామని తెలిపారు. రాజమండ్రి పరిసర ప్రాంతాల ప్రజలకు అంతర్జాతీయంగా దూరప్రాంతాలకు ప్రయాణించేందుకు ఈ ఎయిర్ బస్ ఏర్పాటు వలన ఎంతో సమయం ఆదా అవుతుందన్నారు. ఇప్పటికే రాజమహేంద్రవరం నుండి హైదరాబాద్, బెంగళూరు, మద్రాస్ నగరాలకు కనెక్టివిటీ ఉందన్నారు. రాజమహేంద్రవరం మధురపూడి విమానాశ్రయంలో నూతన టెర్మిల త్వరలో ఈ ప్రాంత ప్రజలకు అందుబాటులోకి తీసుకురానున్నా మన్నా రు. రాజమండ్రి నుండి తిరుపతితో పాటు గుజరాత్ లోని అహ్మదాబాద్ , జైపూర్, వారణాసి, షిర్డీ వంటి నగరాలకు కూడా విమాన సౌకర్యాన్ని కల్పించే దిశగా చర్యలు చేపట్టనున్నామన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఇప్పటికే విశాఖపట్నం, తిరుపతి రాజమండ్రి, విజయవాడ , కడప ఎయిర్ పోర్ట్‌ల నుండి నూతన ఎయిర్ బస్సులను ప్రారంభించ ంకున్నామ న్నారు..ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ అభివృ ద్ధికి నూటికి నూరు శాతం కృషి చేస్తానన్నారు. 2014లో దేశంలో 74 విమానాశ్రయాలు ఉంటే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ. సారధ్యంలో గత పదేళ్ళలో 158 విమానాశ్రయాలు ఏర్పాటు చేసుకు న్నామన్నారు. మరో ఐదు సంవత్సరాలలో దేశంలో 50 నూతన ఎయిర్ పోర్ట్ లను నిర్మించే దిశగా ప్రధానమంత్రి నరేంద్రమోడీ సారధ్యంలో ఆలోచనలు చేస్తున్నామన్నారు. ఈ చుట్టుపక్కల ప్రాంతాల్లోని ప్రజలు అమెరికా వంటి అంతర్జాతీయ సర్వీస్ లను వినియోగించుకోవాలంటే వారు విశాఖపట్నంలో విజయవాడ వెళ్ళవలసిన అవసరం లేదని, రాజమ ండ్రిలో నూతనంగా ఏర్పాటు చేసిన న్యూఢిల్లీ, ముంబై సర్వీస్‌లో ద్వారా తమ ప్రయాణ మార్గాలు సులభమై సమయం ఆదా అవుతుందన్నారు. 180 మంది కూర్చుని ప్రయాణం చేసే ఎయిర్ బస్సులు ప్రారంభించుకుంటున్నామని దీనివలన రెవెన్యూ కూడా పెరుగుతుం దన్నారు. దేశంలోచిన్న చిన్న నగరాల్లో కూడా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలో ఎయిర్ పోర్ట్‌లో అభివృద్ధి జరిగిందన్నారు. డబ్బు కంటే సమయం చాలా విలువైనదని వ్యాపారవేత్తలు ఎందుకు అనుగుణంగా ఎక్కువమంది ఎయిర్ ట్రావెల్ వినియోగిస్తున్నారు. రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి మాట్లాడుతూ.. మొట్టమొదటి అడుగుగా రాజమండ్రి నుంచి దేశ రాజధాని న్యూఢిల్లీకి నూతనంగా ఎయిర్ బస్ సౌకర్యాన్ని కల్పించిన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీగారికి,కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు. త్వరలో గోదావరీ పుష్కరాలురానున్న నేపథ్యంలో రాజమహేంద్రవరానికి యావత్ భారతదేశంతో విమాన సర్వీసులను అవసరమయ్యే ఆవశ్యకత ఉందన్నారు. ఆ దిశగా రాజమహేంద్రవరం నుండి తిరుపతి, వారణాసి ,షిరిడి వంటి నగరాలకు విమాన సర్వీసులు ప్రారంభించే దిశగా కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు కృషి చేయాలని ఎంపీ సూచించారు. రాజమహేంద్రవరం ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్న నగరం అని ఈ ప్రాంత వాసులు ఉద్యోగ, వ్యాపార రీత్యా విమాన ప్రయాణ సౌకర్యం కల్పించడం వల్ల ఆర్థికంగా బలోపేతం చెందుతుందన్నారు. డబుల్ ఇంజన్ సర్కార్ వలన అమరావతి అభివృద్ధికి, పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి, రహదారుల మరమత్తులకు, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి 15వ ఆర్థిక సంఘం నిధులకు సహకారం కేంద్ర ప్రభుత్వం అందించడం జరుగుతుందన్నారు. నేడు సివిలైజేషన్ మాధ్యమంగా రాష్ట్రానికి ఎంతో సహకారాన్ని కేంద్ర ప్రభుత్వం అందిస్తుందన్నారు. రైల్వే మంత్రి అశ్విని వైష్ణవి గారు అమరావతికి సంబంధించిన రైల్వే లైన్లు కూడా ఇప్పటికే ప్రారంభించడం జరిగిందని పేర్కొన్నారు. రాజమండ్రి ఎయిర్‌పోర్ట్ నుంచి ఢిల్లీకు నూతన సర్వీసును ప్రారంభించుకు నేందుకు అడిగిన వెంటనే అందుబాటులోకి తీసుకు వచ్చిన కేంద్ర విమానయాన శాఖ మంత్రి కేంద్రమంత్రి రామ్మోహన్ రాయుడుకి, ప్రధానమంత్రి నరేంద్రమోడీకిధన్యవాదాలు తెలియజేస్తున్నా నని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజమండ్రి పార్లమెంట్ సభ్యులు దగ్గుబాటి పురందేశ్వరి , కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగేళ్ల ఉదయ్ శ్రీనివాస్, రుడా చైర్మన్ వెంకట రమణ, ఎమ్మెల్యేలు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, ఆదిరెడ్డి వాసు,బత్తుల బలరామ కృష్ణ, జ్యోతుల నెహ్రూ,నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, మద్దిపాటి వెంకటరాజు ,ముప్పిడి వెంకటేశ్వరరావు, జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు, ఎపిడీ ఎస్.జ్ఞానేశ్వర్ ఆర్డీవో కృష్ణనాయక్,ఎయిర్పోర్ట్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బీవీసీ ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా జిల్లా యువ ఉత్సవ నిర్వహణ



**అల్లవరం, మేజర్ న్యూస్ :** స్థానిక బివిసి ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం భారత ప్రభుత్వ యువజన సర్వీసులు, క్రీడా మంత్రిత్వ శాఖ మరియు కోనసీమ జిల్లా నెహ్రూ యువకేంద్ర సంఘటన సంయుక్త ఆధ్వర్యంలో ఘనంగా యువ ఉత్సవ్ నిర్వహించబడింది. ఈ సందర్భంగా వివిధ కళాశాలల నుంచి వచ్చిన విద్యార్థిని విద్యార్థులకు సైన్స్ మేళా, ఎగ్జిబిషన్, పెయింటింగ్, కవిత్వం, ఫోటోగ్రఫీ, వక్తృత్వం వంటి వివిధ అంశాలలో పోటీలను నిర్వహించి విజేతలకు ప్రశంసా పత్రాలు, జ్ఞాపకాలు, నగదు బహుమతులు అందజేశారు. సభాధ్యక్షులుగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.మహేశ్వర్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి విద్యతోపాటు ఇటువంటి ఉత్సవాల్లో పాల్గొని తమ ప్రజ్ఞ పాటవాలను పెంపొందించుకోవాలని, తమ తల్లిదండ్రుల కలలను సాఫల్యం చేయడానికి నిరంతరం కృషి చేయాలని తెలిపారు. సభకు గౌరవ అతిథిగా విచ్చేసిన జిల్లా బిజెపి అధ్యక్షులు యాళ్ల దొరబాబు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి బాధ్యతగల పౌరునిగా మెలిగి మన దేశ ప్రతిష్టను పెంచాలని తెలిపారు. డిస్ట్రిక్ట్ యూత్ ఆఫీసర్ దూలం కిషోర్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థిని విద్యార్థులు విద్యా అభ్యసన సమయంలో కష్టపడి, తమ విలువలను పెంపొందించుకోవాలని, సమాజంలో ఉన్నత స్థానాలను పొందాలని తెలిపారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ బోనం కనకయ్య మాట్లాడుతూ విద్యార్థులను నిర్వాహకులను అభినందించారు కళాశాల చైర్మన్ బోనం కృష్ణ సతీష్ మాట్లాడుతూ భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మార్చడంలో యువత ప్రముఖ పాత్ర వహించాలని తెలిపారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఆకుల ప్రవీణ్ ఇంత ఘనంగా యువ ఉత్సవం జరుగుతున్నందుకు తమ ఆనందాన్ని వ్యక్తపరిచారు. వివిధ శాఖాధిపతులు, అధ్యాపకులు పాల్గొనే ఈ సభ వందన సమర్పణ జాతీయ గీతాలాపనతో ముగిసింది.

## కాండ్రకోటలో 67వ శ్రీ భగవద్గీత జయంతి వార్షికోత్సవం



**పెద్దాపురం రూరల్,మేజర్ న్యూస్ :** పెద్దాపురం మండలం, కాండ్ర కోట గ్రామంలో శ్రీ కృష్ణ గీతా మందిరంలో గురువారం గీతా మందిరం అధ్యక్షులు తాటికొండ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో విష్ణు సహస్ర నామ, నక్షత్ర మాల 27సార్లు పారాయణం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ భువనేశ్వరీ స్వామి, మహిళా పారాయణ కమిటి, శ్రీ గీతాపారాయణ కమిటిలు పాల్గొని పారాయణం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నేతి వీరభద్రరావు, తుమ్మూరు రాజా, ఓబిలిశెట్టి నాగభూషణం, కోసిన రామకృష్ణ, గంటా రామస్వామి, ఓడరేవు అన్నవరం, బొజ్జిరెడ్డి, చిక్కం తిరుపతినాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# మిస్టరీ వీడిన కారు దగ్ధం కేసు

**– వివరాలు వెల్లడించిన ఏఎస్పీ పంకజ్ కుమార్ మీనా**




**చింతూరు, మేజర్ న్యూస్ :** ఈ నెల 10 న అల్లూరి జిల్లా చింతూరు మండలం సరివెల–కొత్త కొత్తూరు గ్రామాల నడుమ జాతీయ రహదారి (నెం 30)పై జరిగిన కారు దగ్ధం కేసులో మిస్టరీ వీడింది. ఈ మేరకు గురువారం చింతూరులోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఏఎస్పి పంకజ్ కుమార్ మీనా వివరాలు వెల్లడించారు. మావోయిస్టుల వారోత్సవాల నేపథ్యంలో కనస్ట్రక్షన్‌లో ఉన్న బ్రిడ్జి వద్ద మహేంద్ర జైలో కారు అనుమానాస్పదంగా కాలిన సంఘటనకు సంభందించి రకరకాల వదంతులు వచ్చిన క్రమంలో జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఆదేశాల మేరకు ఎస్డిపిఓ, ఓయస్డి పంకజ్ కుమార్ మీనా పర్యవేక్షణలో చింతూరు సిఐ తెల్లం దుర్గాప్రసాద్, ఎస్సై రమేష్ లు తమ సిబ్బందితో కలిసి మూడు బృందాలుగా ఏర్పడి ముమ్మరంగా గాలించి ముగ్గురు ముద్దాయిలను పట్టుకున్నారు. కాగా యటపాక మండలం నెల్లిపాక గ్రామానికి చెందిన గుంటుపల్లి మనోజ్ కుమార్, చెక్కా గణేష్ లు చింతూరు మండలం పేగ గ్రామానికి చెందిన సోడే నాగయ్య దగ్గర టేకు దిమ్మెలను కొనుగోలు చేసి అక్రమంగా కారులో తరలిస్తుండగా బ్రిడ్జి సమీపానికి వచ్చిన తర్వాత కారు ఆపి కారులో సిగరెట్ తాగుతుండగా అప్పటికే కారులో బాటిల్స్‌లో ఉన్న పెట్రోల్ లీక్ అయి కారు తగలబడిందని దీనితో అసలు తాము చేసేదే అక్రమ వ్యాపారమని ఎక్కడ విషయం బయట పడుతుందేమోనని భయపడిన వ్యక్తులు పరారయ్యారన్నారు. కాగా కేసు విచారణలో భాగంగా ముద్దాయిలైన ముగ్గురు వ్యక్తులను పట్టుకొని అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి ఆటో, మోటర్ సైకిల్, కాలిపోయిన కారుకి చెందిన మూడు సీట్లు స్వాధీనం చేసుకొన్నట్లు, ముద్దాయిలను రిమాండ్‌కి కోర్టులో హాజరు పర్చనున్నట్లు ఏఎస్పీ వెల్లడించారు.

# గ్రామస్థాయిలో భూవివాదాల పరిష్కారానికి వేదిక రెవెన్యూ సదస్సులు




**– దొమ్మేరు రెవిన్యూ సదస్సులో 30 అర్జీలు**
**– కొవ్వూరు ఆర్డిఓ రాణి సుస్మిత**

**కొవ్వూరు, మేజర్‌న్యూస్ :** గ్రామస్థాయిలో భూ వివాదాల పరి ష్కారానికి రెవెన్యూ సదస్సులు ఉపయోగపడతాయని కొవ్వూరు ఆర్డిఓ రాణి సుస్మిత అన్నారు. దొమ్మేరు గ్రామంలో గురువారం రెవెన్యూ సదస్సులో సుస్మిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్డీవో సుస్మిత మాట్లాడుతూ రెవెన్యూ సదస్సులు భూ వి వాదాలను తగ్గించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. భూసమస్యల పరిష్కారానికి ఎలాంటి రుసుమూ ఉండదని తెలిపారు. సమస్యల పరిష్కార మార్గం కోసం మండల కేంద్రంలో అందుబాటులో ఉంటామని, ఎప్పుడైనా వొచ్చి మీ అర్జీ ఇవ్వ వచ్చు అని పేర్కొన్నారు. వ్యయ ప్రయాసలకోర్చి రాజమండ్రి కలక్టరేట్ కు రావడం జరుగుతోందని, ఇకపై ఇక్కడే మీ అర్జీలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. 33 రోజుల్లో భూ వివాదాలు కొలిక్కి వచ్చేలా చర్యలు తీసుకుంటామన్నా రు. రెవెన్యూ సదస్సుల్లో వివిధ అర్జీ ల పరిష్కా రాన్ని రోజువారీగా పరిశీ లన చేసే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. రెవెన్యూ సమస్యలు పరిష్కార చర్యలు తీసుకున్నట్లు బాధితు లకు తెలుగులోనే రసీదు, తిరుగు సమాధానం ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రామస్థాయిలో భూ వివాదాల పరి ష్కారానికి, 22%నా%, ఫ్రీ హెూల్డ్, భూ ఆక్రమణ లకు సంబంధించిన ఫిర్యాదు లను, వివిధ సమస్యల పరిష్కారా నికి రెవెన్యూ సదస్సులు ఉపయో గపడతాయని తెలిపారు. మండల స్థాయి అధికారులు రెవె న్యూ సదస్సుల్లో అందుబాటులో ఉంటారని, ఈ అవకాశాన్ని ప్రజలు, రైతులు ఉపయోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల డిప్యూటి తాహిసిల్దార్, ఎం. దుర్గాప్రసాద్, మండల ఎండోమెంట్ ఆఫీసర్, ఎం సూర్య ప్రకాష్ రావు, రీసర్వే డిటి, ఎస్. కృ ష్ణ, సర్పంచ్ తానేటి కుమారి, ఎంపీ టీసీ, హెచ్. సరోజినీ, ఆర్ ఐ,బి.వి శ్వేశ్వర రావు, పెండ్యాల శివరామ కృష్ణ, బాబురావు, కే.పకీర్, వీ ఆర్వో లు, టి. సుబ్రమణ్యం, షేక్ హుస్సేన్, కె.వి నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీలో అక్రమ నిర్మాణాలు కట్టడి చేయాలి

**– ఎమ్మెల్యేకు ఆదివాసీ నాయకులు వినతి**



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** ఏజెన్సీ ప్రాంతంలో అక్రమ నిర్మాణాలను కట్టడి చేయాలని రంపచోడవరంలో ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి ను కలిసి ఆదివాసీ నాయకులు వినతి పత్రాన్ని అందజేసారు. అక్రమ కట్టడాలపై ఎన్ని ఫిర్యాదులు ఇచ్చినా స్పందన కరువైందని, ఇలా అయితే ఎలా? అని ఆదివాసీ నాయకులు ప్రశ్నించారు. దీనిపై ఎమ్మెల్యే గా మీరైనా స్పందించి ఆదివాసీ చట్టాలను రక్షించాలని విజ్ఞప్తి చేశామని ఆదివాసీ సంక్షేమ పరిషత్ డివిజన్ అధ్యక్షులు మోడిద నూకరాజు తెలిపారు. అల్లూరి సీతారామరాజు జిల్లా అడ్డతీగల మండలంలో 1/70 చట్టానికి విరుద్ధంగా గిరిజనేతరులు కడుతున్న అక్రమ కట్టడాలను తక్షణమే నిలుపుదల చేసి, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రంపచోడవరంలో ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవికు ఫిర్యాదు చేశామని ఆదివాసీ సంక్షేమ పరిషత్ రంపచోడవరం డివిజన్ అధ్యక్షులు మోడిద నూకరాజు పేర్కొన్నారు. అడ్డతీగల మండలం డి. భీమవరం, దుప్పులపాలెం గ్రామాల్లో గిరిజనేతరులు 1/70 చట్టానికి వ్యతిరేకంగా అక్రమ నిర్మాణాలు చేస్తున్నారని, అక్రమ నిర్మాణాలను నిలుపుదల చేసి, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యాలయాల్లో, తహసీల్దార్ కు, సబ్ కలెక్టర్ కు, ఐటీడీఏ పీవోకు ఎన్నోసార్లు ఫిర్యాదు చేశామని, అయినా ఎలాంటి చర్యలు చేపట్టలేదన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో అక్రమ కట్టడాలపై సంబంధిత అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవటంతో, ఈ విషయంపై చర్యలు తీసుకోవాలని రంపచోడవరం ఎమ్మెల్యే కు ఫిర్యాదు చేశామన్నారు. అడ్డతీగల మండలం పరిధిలో కొంతమంది నాయకులు తమ ఫిర్యాదులు ఆధారంగా చేసుకుని అక్రమ నిర్మాణదారులు నుండి లక్షల్లో డబ్బు తీసుకుని వారికి పరోక్షంగా అండగా ఉంటున్నారని ఆదివాసీ నాయకులు ఆరోపణలు చేశారు. ఈ వ్యవహారంలో పెద్ద దందే ఉందని, రాజకీయ సహకారం ఉందని ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వెళ్ళడం జరిగిందని, దీనిపై ఆమె సానుకూలంగా స్పందించారని ఆదివాసీ నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆదివాసీ సంక్షేమ పరిషత్ రంపచోడవరం డివిజన్ ఉపాధ్యక్షురాలు బొరగ ఎర్రమ్మ, జిల్లా నాయకురాలు కురసం వరలక్ష్మి, అడ్డతీగల మండల అధ్యక్షురాలు కారు అరుణ కుమారి, అడ్డతీగల నాయకుడు పీఠ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రొపెల్ ఇండస్ట్రీస్ వారి ఎలక్ట్రిక్ వాహనాలను ప్రారంభించిన కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ



**పెరవలి, మేజర్‌న్యూస్ :** డిసెంబర్ 11 వ తేదీ నుండి 14 వ తేదీ వరకు దేశ రాజధాని న్యూఢిల్లీలో జరుగుతున్న బౌమా కొనెక్స్‌పో ఇండియా 2024లో ప్రొపెల్ ఇండస్ట్రీస్ ప్రైవేటు లిమిటెడ్ కంపెనీ ముఖ్య పాత్ర పోషించడం జరిగింది. ఈ సందర్భంగా కంపెనీ తన క్రషర్లుతో పాటుగా ఎలక్ట్రిక్ టిప్పర్ వాహనాలను ప్రదర్శించడం జరిగింది. ఇందులో భాగంగా తాజా ఎలక్ట్రిక్ వాహనం 470 ఈ ట్రాక్టర్ ట్రైలర్‌ను కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ చేతుల మీదుగా ప్రారంభించింది.ఈ కార్యక్రమంలో ప్రత్యేక అతిథిగా హాజరైన కేంద్ర మంత్రి వర్యులు భూపతిరాజు శ్రీనివాస్ వర్మ ఈ కొత్త ఎలక్ట్రిక్ వాహనాన్ని ఆవిష్కరిస్తూ రాబోయే కాలమంతా ఎలక్ట్రిక్ వాహనాలుడైనని కేంద్ర ప్రభుత్వం వీటి తయారీదారులకు వినియోగదారులకు అనేక రాయితీలు ఇచ్చి ప్రోత్సహిస్తుందని అన్నారు.ఈ సంధ్బంగా కాలుష్యం నివారణకై ప్రొపెల్ ఇండస్ట్రీస్ తీసుకున్న ఎలక్ట్రిక్ వెహికల్స్ ఆలోచనను ప్రతిపాదిస్తూ మేనేజింగ్ డైరెక్టర్ సెంథిల్ కుమార్‌ని అభినందించారు.

# ఫ్రీ పోస్టర్ సిటీగా తీర్చిదిద్దాలి

**– పౌర సంక్షేమసంఘం**



**కాకినాడ, మేజర్ న్యూస్ :** కాకినాడ నగరంలో ఫ్రీఫ్లెక్స్ సిటీగా జిల్లా కలెక్టర్ వహించిన ప్రత్యేక చర్యలు 95 శాతం మంచి ఫలితాలు ఇస్తున్నాయని పౌర సంక్షేమసంఘం ఒక ప్రకటనలో పేర్కొంది. అదే రీతిగా ఫ్రీ పోస్టర్ సిటీగా అమలు చర్యలు తీసుకోవాలని సంఘం కోరింది. లక్షలు వెచ్చించి పెయింటింగ్ చేసిన ప్రభుత్వ ప్రహారీలు, ట్రాఫిక్ ఐలాండ్స్, విగ్రహాల రింగ్ సెంటర్లు, బస్ స్టాప్‌లు, కళాశాలలు కరెంట్ ట్రాన్స్‌ఫార్మర్ల దిమ్మలు, దేవాలయాలు, పార్కులు, బ్రిడ్జి గోడలు, కరెంట్ స్థంభాలు మున్నగు అన్ని చోట్ల హిందూ ముస్లిం క్రైస్తవ కుల మత సభలు సమావేశాలు వ్యాపార ఎగ్జిబిషన్లు మున్నగు వాటికి సంబంధించిన పోస్టర్లు వేలాదిగా కాకినాడ నగర వ్యాప్తంగా అన్ని చోట్ల అంటించబడివున్నాయన్నారు. కార్పోరేషన్ సిటీ ప్లానింగ్ విభాగం ఎటువంటి నోటీసులు జరిమానాలు కేసులు నిర్వహణ చేయకపోవడం వలన ఇష్టారాజ్యంగా అంటిస్తున్న దుస్థితి ఏర్పడిందన్నారు. ఫ్రీ పోస్టర్ కాకినాడగా నిర్వహణ చేయాలని పౌర సంక్షేమ సంఘం కన్వీనర్ సామాజిక వేత్త దూసర్లపూడి రమణరాజు డిమాండ్ చేశారు. క్రిస్మస్, నూతన సంవత్సరం, సంక్రాంతి, రిపబ్లిక్ డే సందర్భంగా ఫ్రీ ఫ్లెక్స్ సిటీ మార్గాల్లో ఫ్లెక్సులు ఏర్పడకుండా కార్పోరేషన్ తగిన ప్రకటన చేయడం ద్వారా అప్రమత్తం చేయాలన్నారు.

## పని ఒత్తిడి తగ్గించాలి

**- పంచాయతీ సెక్రటరీలు ఎంపిడిఓకు వినతి**



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** పెద్దాపురం మండల పరిధిలో పనిచేయుచున్న పంచాయతీ సెక్రటరీలు ప్రభుత్వం నిర్వహించే సర్వేలన్నిటిలో కార్యదర్శులందరూ అంకిత భావంతో పనిచేస్తున్నామని, అలాగే సకాలంలో పూర్తిచేస్తున్నామని, 1వ తేదిన పెన్షన్లు తెల్లవారుజాము నుంచే పంపిణీతో మొదలుకుని, ప్రభుత్వం చేపట్టే అన్ని రకాల సర్వేలలో పంచాయతీ కార్యదర్శులు భాగస్వామ్యం చేస్తున్నారని, పంచాయతీ పరిపాలన చూసుకుంటూ పారిశుధ్య నిర్వహణ, వీధిలైట్ల నిర్వహణ, ఇంటి పన్నుల వసూలు, స్వర్ణ పంచాయతీ, ఇంటి పన్నుల ఆన్‌లైన్ చేయుట, ప్రతీరోజు పారిశుద్య కార్యకలాపాలు పిఆర్1 యాప్‌లో నమోదు చేయుట, సచివాలయ నిర్వహణ, ఇన్‌చార్జి పంచాయతీల బాధ్యత కూడా నిర్వహిస్తున్నామని, అధిక పని ఒత్తిడి వలన మానసికంగా, శారీం కంగా తీవ్ర అనారోగ్యాలకు గురవుతున్నామని, కేవలం పంచాయతీ సెక్రటరీలనే బాధ్యత చేయకుండా, సంబంధిత సచివాలయ సిబ్బంది, రెవెన్యూ సిబ్బందిపై ప్రత్యేక దృష్టి పెట్టి, మాకు పని ఒత్తిడి తగ్గించువలసినదిగా ఎంపిడిఓ డి.శ్రీలలితకు పంచాయతీ సెక్రటరీలు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ఇఓ & పిఆర్‌డి బి.బి.వి.వి.రమణ, పంచాయతీ సెక్రటరీలు సుభాని, బషీర్, శ్రీనివాసరావు, కళావతి, ఈశ్వరరావు, అన్నపూర్ణ, జిలాని, షావలి, పలువురు సెక్రటరీలు, తదితరులు ఉన్నారు.

## ఇసుక రీచ్‌లలో మైనింగ్ అధికారుల పరిశీలన



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఉచిత ఇసుక పంపిణీలో భాగంగా మైనింగ్ అధికారులు రెండు రోజులు పాటు మండల పరిధిలోని పలు ఇసుక రీచులు పరిశీలించారు. జిల్లా కలెక్టర్ మరియు జిల్లా మైనింగ్ అధికారి వంశీధర్ రెడ్డి ఆదేశాలు మేరకు మైనింగ్ అధికారులు రీచులు పరిశీలించారు. గురువారం మండల పరిధిలోని అంకంపాలెం, మెర్లపాలెం, ఇసుకరిచ్ లు పరిశీలించి ఇసుక లభ్యత గురించి పరిశీలించారు. అలాగే బుధవారం పేరవరం, వెలిచేరు, కట్టుంగ, నార్కెడిమిల్లి, వసంతవాడ తదితర గ్రామాల్లో గౌతమి, వశిష్ట గోదావరి నదుల్లో ఇసుక లభ్యత గురించి పరిశీలించారు. మైనింగ్, హెడ్వర్క్స్, రెవెన్యూ తదితర శాఖలకు చెందిన అధికారులు, పలువురు సర్పంచ్ లు, నాయకులు పాల్గొన్నారు.

## రెవిన్యూ సదస్సుల ద్వారా ప్రజల సమస్యలు పరిష్కారం అవుతాయి



– ఐటీడీఏ పీవో అపూర్వ భరత్

చింతూరు, మేజర్ న్యూస్ : అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు డివిజన్‌లోని చింతూరు, ఎటపాక, కూనవరం, విఆర్ పురం మండలాలలో శుక్రవారం నుండి రెవెన్యూ సదస్సులు నిర్వహించబడతాయని ఐటీడీఏ పీవో అపూర్వ భారత్ అన్నారు. ఈ సదస్సులు 31.12.2024 నుండి 7.01.2025 వరకు ప్రతిరోజు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు మరల రెండు గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు నిర్వహించబడతాయని అన్నారు. ఈ రెవెన్యూ సదస్సులో తాసిల్దార్, రెవిన్యూ ఇన్స్పెక్టర్, గ్రామ విఆర్ఓ, మండల సర్వేయర్ మరియు మండల ప్రత్యేక అధికారులు ఈ సమావేశాల్లో పాల్గొంటారని అన్నారు. ప్రజలు తమ సమస్యలు డాక్యుమెంట్లు, దరఖాస్తులు ద్వారా తీసుకురావాలని అన్నారు. ప్రజల సమస్యల పరిష్కారమే రెవెన్యూ సదస్సుల ముఖ్య లక్ష్యమని తెలియజేశారు. ఈ సదవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు.

# "లక్ష కోట్ల" (కాకినాడ-మేడ లైన్) మాఫీయాని అరికట్టాలి

**– కూటమి ప్రభుత్వం 'సిబిఐ' దర్యాప్తు నిర్వహించాలి**
**– జిల్లామంత్రి డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ బాధ్యత వహించాలి**
**– పౌరసంక్షేమ సంఘం**

**కాకినాడ, మేజర్ న్యూస్ :** బకింగ్ హామ్ కెనాల్ కు ఒడ్డు గా సముద్ర తీరానికి మార్గంగా వున్న కాకినాడ– సామర్లకోట ఉప్పుటేరు ప్రక్షాళనకు చర్యలు వహించకుండా మేడలైనుకు అడ్డగోలుగా అక్రమవంతెన మూడు మార్గాల్లో పంటులు ఏర్పాటు జరుగుతున్నప్పటికీ ప్రభుత్వంలో పొలిటికల్ మాఫీయా పలుకుబడి మెండుగా వుండడం వలన అధికార యంత్రాంగం కేంద్ర, రాష్ట్ర, జిల్లా స్థానిక స్థాయిల్లో నగర ప్రజల ప్రయోజనాల గురించి పట్టించుకోవడం లేదని పౌరసంక్షేమ సంఘం నిరసన వ్యక్తం చేసింది. ఇంద్రపాలెం లాకుల వద్ద అంబేద్కర్ విగ్రహం జంక్షన్ మలుపులో సామర్లకోట రోడ్ నుండి చేరే ఇరిగేషన్ కెనాల్ డ్రైనేజీ కాలువ మార్గా లు కలిసే చోట ఉప్పు టేరు ప్రవాహం దిశ మార్చి అడ్డగోలుగా మేడలైను వంతెన నిర్మాణం 3 ప్రభుత్వాల హయాంలో యదేచ్ఛగా జరిగిందన్నారు. అక్కడి పరిధి బకింగ్ హామ్ కెనాల్ కేంద్ర రికార్డుల పరిధిలో వుండడం వలన వాటిని ట్యాంపరింగ్ చేసి పిడబ్ల్యూడి పరిధికి రావడంకోసం అప్పటి ఎంఆర్ వో ద్వారా మెడమీద కత్తి పెట్టినట్టుగా హైక్లాస్ పొలిటికల్ భూమాఫియా టీం రికార్డులు తారుమారు చేయించిందన్నారు. ప్రస్తుత సిఎం చంద్రబాబు ప్రత్యేక కార్యదర్శి ముద్దాడ రవిచంద్ర గతంలో ఇక్కడి ఉమ్మడి జిల్లా కలెక్టర్‌గా వున్నప్పుడు కేంద్ర పరిధి భూమికి అనుమతులు లేకుండా అక్రమ వంతెన నిర్మాణం కూడదని రెడ్ రిమార్క్స్ రాయడంతో ఆయన బదిలీ తరువాత రికార్డ్స్ ట్యాంపరింగ్ చేపట్టి యధేచ్ఛగా అక్రమ నిర్మాణాలు చేశారన్నారు. ఆడంగళ్ రికార్డులు పాడయ్యి చిరిగిపోయినట్టుగా తయారుచేసి అక్రమ వంతెన నిర్మాణాన్ని ప్రభుత్వ అనుమతులు లేకుండా దశాబ్దన్నర కాలం నుండి సాగిస్తున్నారన్నారు. వార్ఫ్ రోడ్ బ్రహ్మంగారి మఠం వద్ద గణేశ ఉత్సవ విగ్రహాల నిమజ్జనం పేరిట వేదిక ఏర్పాటు పిండాలు కలిపే చోట తగదని ప్రజలు మొత్తుకున్నా అదే ప్రాంతంలో వ్యూహాత్మక ప్రణాళికగా 100 లారీల డెబ్రిస్ వేయించి వార్ఫ్ రోడ్ వారన ఉప్పుటేరు వెడల్పు కప్పెట్టారన్నారు. ఇప్పుడు అదే ప్రదేశానికి వరుసగా డ్రై ఫిష్ మార్కెట్ పేరిట కప్పెట్టిన ప్రదేశం వద్ద వరుసగా ఉప్పుటేరు అవతల నుండి 18 అడుగుల వెడల్పు వున్న పంటులను వరుసగా పేర్చి వంతెన తరహా 3 రాకపోకల మార్గాలు చేయిస్తున్న అనుచిత ఆక్రమణల దురాగతం జరుగుతు న్నదన్నారు. కొవ్వూరు మార్గం ఉప్పుటేరు వద్ద వైపున ఇదే తీరు ఉందన్నారు. సోలార్ ప్రాజెక్ట్, మద్యం తయారీ, చెత్త నుండి విద్యుత్ ఉత్పత్తి వంటి పరిశ్రమలు ఎవరు నెలకొల్పినా ప్రభుత్వ అనుమతులు మేరకు చేపట్టాలన్నారు. కేవలం రియల్ ఎస్టేట్ మాఫీయా కోసం అడ్డదారుల్లో మార్గాలు చేస్తున్న తీరు తగదన్నారు. మేడలైను కాకినాడ గ్రామాల పేరిట 1,400 నుండి 1,800 ఎకరాల భూమి వుండగా ప్రభుత్వ భూమి సాగు నీరు కాలువలు పుంత రోడ్లు పోరంబోకు చెరువులు స్మశానం మాన్యం వ్యవసాయ పనుల ఇతర వినియోగ స్థలాలుండగా వాటిని తారుమారు చేసి రికార్డుల ట్యాంపరింగ్ తో హస్తగతం చేసుకుని వెంచర్లు చేస్తున్నారన్నారు. మేడలైను కాకినాడ గ్రామాల పేరిట వున్న భూముల్లో 45 శాతం ప్రభుత్వ హక్కు పరిధిలోకి వస్తాయన్నారు. బక్క రైతుల నుండి ఆర్థిక ప్రయోజనాల ఆశతో చేజిక్కించుకున్న భూముల విలువ నేడు కోట్ల రూపాయల్లో వుందన్నారు. కేంద్ర రాష్ట్ర జిల్లా స్థానిక ప్రభుత్వ అనుమతులు లేకుండా ఏ ప్రభుత్వం అధికారంలో వున్నా అడ్డు అదుపు లేకుండా హైలెవల్ పొలిటికల్ మాఫీయా టీమ్ సాగిస్తున్న కేంద్రీకృత



అధికార దుశ్చర్యల వలన పేద వారికి ప్రభుత్వ స్థల పట్టాలుగా లభించాల్సిన భూమి భూమా ఫీయాకు చెందిన రాబందుల పాలయ్యిందన్నారు. అక్రమ వంతెనల ముసుగులో లక్ష కోట్ల రూపాయల మాఫీయా వ్యాపారం జరుగుతున్నదన్నారు. సిబిఐ దర్యాప్తు నిర్వహిస్తే పేదల కుటుంబాలకు మేడ లైను స్థలాలు, అక్రమ వంతెనల నిర్మాణానికి అడ్డుకట్ట, రికార్డుల ట్యాంపరింగ్ భాగోతం బయటకు వస్తాయన్నారు. కాకినాడ నగర గ్రామీణ ప్రాంతాలు 2021 తరహాలో అస్సాం పై ఎగువ గోదావరి నుండి వచ్చే వరద ముంపుకు గురవ్వాల్సిన దుస్థితి తప్పుతుందన్నారు. అసెంబ్లీ పార్లమెంటు సమావేశాల్లో ప్రధాన చర్చకు తీసుకురావాల్సిన అంశాన్ని కనీసంగా ప్రశ్నోత్తరాలలో కూడా ఏ ఒక్క ప్రతినిధి జవాబు కోరే విషయాన్ని పట్టించుకోకపోవడం వెనుక పెద్ద ఎత్తున ఆర్థిక ప్రయోజనాలు స్లీపింగ్ పార్టనర్స్ లావాదేవీలు వున్నందున మౌనం వహిస్తున్నారని పౌర సంఘం కన్వీనర్, ప్రముఖ సామాజికవేత్త దూసర్లపూడి రమణరాజు పేర్కొన్నారు. కాకినాడ జిల్లా మంత్రి, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ జిల్లా కేంద్రంలో నగర గ్రామీణ భూమిలో పేదల హక్కుల పరిరక్షణ కోసం లక్ష కోట్లమేడలైన్ మాఫీయా దురాగతాలు అరికట్టే చర్యలు వహించాల్సిన బాధ్యత వుందన్నారు. కేంద్ర ప్రభుత్వంతోబాటుగా నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ కోర్టులు సుమోటోగా స్వీకరించి దర్యాప్తు నిర్వహిస్తే పుష్కలమైన ప్రజా ప్రయోజనాలు పర్యావరణహితం జాతీయ జలమార్గాల్లో ఎదురవుతున్న అడ్డంకులు తొలగుతాయన్నారు. ముంపు నివారణకు శాశ్వత మార్గం దక్కుతుందన్నారు.××

## ఎక్సైజ్ దాడులలో 600 లీ.బెల్లపు ఊట ధ్వంసం



**పెద్దాపురం,మేజర్‌న్యూస్:** పెద్దాపురం ఎక్సైజ్ సిఐ కె.వి.వి. డి.అర్జున రావు ఆదేశాల మేరకు ఆధ్వర్యంలో గురువారం పెద్దా పురం సర్కిల్ పరిధిలోని పెద్దాపురం మండలంలోని తూర్పుపాకలు గ్రామంలో సారాయి తయారీకి నిల్వ ఉంచిన సుమారు 600 లీ. బెల్లపు ఊట ధ్వంసం చేయడం జరిగిందని, ఎక్సైజ్ సిఐ కె.వి.వి. డి.అర్జునరావు తెలిపారు. ఈ దాడులలో ఎక్సైజ్ ఎస్సైలు ప్రసాద రావు, చిట్టిబాబులు మరియు ఎక్సైజ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎక్స్ ఎంపీపీ మురళీకృష్ణను పరామర్శించిన ఎమ్మెల్సీ వంక రవీంద్రనాథ్



**పెరవలి, మేజర్ న్యూస్ :** మల్లేశ్వరం గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ కోటిపల్లి మురళీకృష్ణ ఇటీవల తీవ్రమైన అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స తీసుకుని తన స్వగృహానికి వచ్చిన సంగతి తెలుసుకున్న శాసనమండలి సభ్యులు వంక రవీంద్రనాథ్ డిసెంబర్ 12వ తేదీ గురువారం మల్లేశ్వరం గ్రామానికి వచ్చి కోటిపల్లి మురళీకృష్ణను పరామర్శించి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మురళీకృష్ణ సతీమణి మల్లేశ్వరం ఎంపీటీసీ అయిన దేవికారాణి, వేదనిధి బ్యాంక్ చైర్మన్ గడుగోయల వివేకానంద స్వామి, ఆకేటి సత్యం, మారుతి తదితరులు పాల్గొన్నారు.

## నిడదవోలు సిహెచ్‌సిని సందర్శించిన అదనపు డిప్యూటీ డిఎంహెచ్ఓ డా.ఎన్.వసుంధర



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** గురువారం నిడద వోలు సిహెచ్‌సిని అదనపు డిప్యూటీ డిఎంహెచ్ఓ డా.ఎన్.వసుంధర సందర్శిం చారు. ఇది సందర్భంగా ఆమె టి.బి, లెప్రసీ మరియు హెచ్.ఐ.వి.కి సంబంధించిన అన్ని రికార్డులను పరిశీలి ంచారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ టి.బి. ప్రిస్విప్ టెస్ట్‌లను మెరుగుపరచడానికి మరియు టీబి నోటిఫికేషన్‌ని పెంచడానికి ఆమె సూచనలు ఇచ్చారు. తక్కువ బిఎంఐ టిబీ కోసం పరీక్షించబడాలన్నారు. లెప్రసీ డీపీఎంఆర్ కార్యకలాపాలపై ఆరా తీశారు. గర్భిణులకు హెచ్ఐవీ పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు.

## పిఠాపురం జర్నలిస్టుల ఆత్మీయ సమావేశం

**– కలం యోధులకు సలాం : వక్తలు**



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** పిఠాపురం జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జర్నలిస్టుల ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి విశిష్ట అతిథులుగా పిఠాపురం నియోజవర్గం జనసేన పార్టీ ఇన్చార్జి మర్రెడ్డి శ్రీనివాస్, టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ ఎస్ వి ఎస్ ఎన్ వర్మ, పిఠాపురం నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఇంచార్జ్ వంగా గీత విశ్వనాథ్ హాజరయ్యారు. ముఖ్య అతిథులుగా పిఠాపురం, కొత్తపల్లి, గొల్లప్రోలు మండలాలకు చెందిన వివిధ శాఖల అధికారులు హాజరయ్యారు. కూటమి నేతలు మర్రెడ్డి శ్రీనివాస్, ఎస్ ఎస్ ఎన్ వర్మల చేతుల మీదుగా పిఠాపురం జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ లోగో ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అలుపెరగని నిరంతర పోరాట కలం యోధులు జర్నలిస్టులని, జర్నలిస్టులకు ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుందని అన్నారు. వైఎస్ఆర్సిపి పిఠాపురం నియోజవర్గ ఇన్చార్జి వంగా గీతా విశ్వనాథ్ చేతుల మీదుగా... పిఠాపురం జర్నలిస్టు వెల్ఫేర్ అసోసియేషన్ క్యాలెండర్ మరియు అసోసియేషన్ లోగో ముద్రించిన బ్యాగులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... జర్నలిస్టు నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తూ ఉంటారని, వారంతా కలిసి ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేసుకోవడం సంతోషించదగ్గ విషయం అన్నారు. వివిధ శాఖల అధికారులు మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారదులు జర్నలిస్టులని, జీతభత్యాలతో పని లేకుండా నిరంతరం శ్రమిస్తూనే ఉంటారని అన్నారు. అసోసియేషన్ ఆధ్వర్యంలో విందు ఏర్పాటు చేశారు. సీనియర్ జర్నలిస్టులకు గౌరవ సూచక సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో... పిఠాపురం ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా వర్కింగ్ జర్నలిస్టులు పాల్గొన్నారు.

## స్కానింగ్ సెంటర్లు నిబంధనలు తప్పక పాటించాలి

**–జిల్లా వైద్య ఆరోగ్య శాఖధికారి డాక్టర్ కె. వెంకటేశ్వరరావు**



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** జిల్లాలోని స్కానింగ్ సెంటర్ నిర్వాహకులు నిబంధనలు పాటించాలని, నియమాలు ఉల్లంఘించి లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తే చర్యలు తప్పవని డాక్టర్ కె. వెంకటేశ్వరరావు జిల్లా వైద్య ఆరోగ్య శాఖధికారి హెచ్చరించారు. డిప్యూటీ మాస్ మీడియా అధికారి సత్య కుమార్ మరియు టీం సభ్యులు కలిసి నగరంలో ఆర్.ఆర్. స్కానింగ్ సెంటర్, జూపిటర్ స్కానింగ్ సెంటర్ ,లూసిడ్ మెడికల్ డయాగ్నస్టిక్స్, సుధా స్కానింగ్ సెంటర్ లను ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. స్కానింగ్ సెంటర్స్ తనిఖీలలో స్కానింగ్ సెంటర్ల రికార్డులు, నివేదికలు, ఫారం లను అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భస్థలింగ నిర్ధారణ చట్టం నిబంధనలను స్కానింగ్ సెంటర్ కేంద్రాల నిర్వాహకులు తప్పనిసరిగా పాటించాలని,అలా పాటించని సెంటర్స్ పై చట్ట రీత్యా చర్యలు తీసుకో బడునని మరియు ధరలు పట్టికలను ప్రదర్శించాలని సూచించారు. అలాగే స్కానింగ్ సెంటర్ల నిర్వాహకులకు చట్టంపై అవగాహన కల్పించారు. స్కానింగ్ చేసిన ప్రతి గర్భిణీ స్త్రీ యొక్క వివరాలు సంబంధిత ఆన్లైన్ పోర్టల్ లో నమోదు చేయాలని ఆదేశించారు. ఆ వివరాలను నమోదు చేయని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ఈ తనిఖీల్లో ఆయన వెంట సత్యకుమార్, వెంకటరమణ, శ్రీనివాస్ మరియు ప్రసాద్ ఉన్నారు.

## విద్యుత్ వినియోగదారులకు విజ్ఞప్తి

ఎటపాక, మేజర్‌న్యూస్ : అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండల పరిధిలో గల మేడవాయి, ఎటపాక, చెన్నంపేట, గంగవరం, చింతల గుండెం, సీతంపేట, పిచ్చు కలపాడు, గుండువారి గూడెం, చదలవాడ, తునికి చెరువు, కన్నాయిగూడెం, వీర పురం, పెరిగోషన్‌పేట గ్రామాలలో శుక్రవారం చెట్లు నరికే కార్యక్రమం చేపట్టడం జరుగుతుంది అని, కావున ఆ ఆ గ్రామాలలో శుక్రవారం ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ నిలిపి వేయడం జరుగుతుంది అని, విద్యుత్ వినియోగదారులు సహకరించగలరు అని నెల్లిపాక విద్యుత్ ఏఈ పత్రిక ముఖంగా కోరారు.

## స్వర్ణాంధ్ర విజన్ 2047 డాక్యుమెంటరీని ఆవిష్కరించనున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

**– విజయవాడ ఇందిరాగాంధీ స్టేడియంలో రాష్ట్ర స్థాయి కార్యక్రమం**
**– స్థానిక ఆనం కళా కేంద్రంలో జిల్లా స్థాయి కార్యక్రమానికి ఏర్పాట్లు**
**– విజయవాడ నుంచి టెలి కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టరు ప్రశాంతి దిశా నిర్దేశం**



**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ :** స్వర్ణాంధ్ర విజన్ 2047,వికసిత భారత్ 2047 దిశగా డాక్యూమెంటరీ రూపకల్పన నేపథ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో విజయవాడ ఇందిరాగాంధీ మునిసిపల్ స్టేడియం లో ఒక కేటగిరిలో ప్రముఖులు, ఇంకో కేటగిరిలో విద్యావేత్తలు, పారిశ్రామిక వేత్తలు, స్వచ్ఛంధ సంస్థలు, స్టార్టప్, విభిన్న రంగాల్లో ప్రతిభా వంతులు, వివిధ కమిటీలలో సభ్యులు, మూడో కేటగిరిలో స్థానికులతో మేధోమధన కార్యక్రమం శుక్రవారం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి తెలియ చేశారు. గురువారం ఉదయం విజయవాడ నుంచి జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు.జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు, డిఆర్వో టి సీతారామ మూర్తి, సిపివో ఎల్. అప్పలకొండ, ఆర్డీవో రాణి సుస్మిత, ఆర్ కృష్ణ నాయక్ లు , యితర జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తూర్పు గోదావరి జిల్లా నుంచి మూడు కేటగిరి ల కింద ప్రాతినిధ్యం వహించాల్సి ఉంటుందని కలెక్టరు ప్రశాంతి తెలియ చేశారు. ప్రముఖ వ్యక్తులు, విద్యావేత్తలు, పారిశ్రామిక వేత్తలు, స్వచ్ఛంధ సంస్థలు, రైతుల ఉత్పత్తి సంస్థ ప్రతినిధులు, అభ్యుదయ రైతులు, స్టార్టప్ విభిన్న రంగాల్లో అభివృద్ధి చూపే వ్యక్తులు , స్వయం సహాయక సంఘాల మహిళలు, రైతులు, ప్రజల, మెరుగైన ఉపాధి అవకాశాలను కల్పించే దిశలో పనిచేసే వ్యక్తులు, సంస్థల ప్రతినిధులు భాగస్వామ్యం తో కూడిన మూడు బృందాలను విజయవాడ పంపడం జరుగుతుందని పేర్కొన్నారు. అదే విధంగా జిల్లా స్థాయిలో కూడా ఈ కార్యక్రమం ప్రత్యక్ష ప్రసారం చేయనున్నట్లు తెలిపారు. స్థానిక శ్రీ వెంకటేశ్వర ఆనం కళా కేంద్రంలో ఆమేరకు ఏర్పాట్లు చెయ్యాలని ఆదేశించారు. ఈ ఇన్విటేషన్లు ప్రతి ఒక్కరికీ వాట్సాప్ ద్వారా అందచేసి,ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని స్పష్టం చేశారు. రెవిన్యూ, ప్లానింగ్, వ్యవసాయ, జిల్లా గ్రామీణాభివృద్ధి, మునిసిపల్, విద్యా శాఖ, పరిశ్రమలు తదితర శాఖల అధికారులు సమన్వయం చేసుకోవడం ద్వారా కార్యక్రమాన్ని విజయవంతం చెయ్యాలని కలెక్టరు పేర్కొన్నారు.

## రాజమహేంద్రవరం ఢిల్లీకి నూతనంగా నేరుగా విమాన సౌకర్యాన్ని కల్పించడం చాలా సంతోషకరం

**– కేంద్ర విమానాయన శాఖ మంత్రి కింజరపు రామ్మోహన్**



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** కేంద్ర విమానాయన శాఖ మంత్రి కింజరపు రామ్మోహన్ మాట్లాడుతూ రాజమహేంద్రవరం ఢిల్లీకి నూతనంగా నేరుగా విమాన సౌకర్యాన్ని కల్పించడం చాలా సంతోషంగా ఉందన్నారు. రాజమండ్రి ప్రజల చిరకాల వాంఛ రాజమండ్రి ఢిల్లీ విమాన సౌకర్యం ఎన్డీఏ కూటమిలో ప్రధానమంత్రి నేతృత్వం లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిసికట్టుగా పనిచేస్తూ అభివృద్ధి కోసం ముందుకు నడుస్తున్నాయన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో నూతన ఎయిర్పోర్ట్‌లకు ప్రతిపాదనలు ఎయిర్పోర్టులకు మౌలిక సదుపాయాలు, విమానాశ్రయాలు నుండి ఇతర ప్రాంతాలకు కనెక్టివిటీ ఏర్పాటు చేసి అభివృద్ధి దిశగా సాగుతున్నామన్నారు. రాజమండ్రి నుండి ఢిల్లీకి బయలుదేరే ఈ ఎయిర్ బస్‌లో 180 మంది ప్రయాణికులు కూర్చుని ప్రయాణం చేసే సౌకర్యం కల్పించామన్నారు. రాజమహేంద్రవరం మధురపూడి విమానాశ్రయంలో నూతన టెర్మిల త్వరలో ఈ ప్రాంత ప్రజలకు అందుబాటులోకి తీసుకురానున్నామన్నారు. రాజమండ్రి నుండి తిరుపతితో పాటు గుజరాత్‌లోని అహ్మదాబాద్ , జైపూర్ నగరాలకు కూడా విమాన సౌకర్యాన్ని కల్పించే దిశగా చర్యలు చేపట్టనున్నామన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఇప్పటికే విశాఖపట్నం, తిరుపతిరాజమండ్రి, విజయవాడ , కడపల నుండి నూతన ఎయిర్ బస్సులను ప్రారంభించుకున్నామన్నారు. కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి నూటికి నూరు శాతం కృషి చేస్తామన్నారు. 2014లో దేశంలో 74 విమానాశ్రయాలు ఉంటే ప్రధానమంత్రి మోడీ సారథ్యంలో గత పదేళ్ళలో 150 విమానాశ్రయాలు ఏర్పాటు చేసుకున్నామన్నారు. మరో ఐదు సంవత్సరాలలో దేశంలో 50 ఎయిర్ పోర్ట్ లను నిర్మించే దిశగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సారథ్యంలో ఆలోచనలు చేస్తున్నామన్నారు.

# కాకినాడ సెజ్, సీపోర్టులను బెదిరించి లాక్కున్నారు



**– రైతులకు టీడీపీ ద్వారానే న్యాయం – మాజీ ఎమ్మెల్యే వర్మ**

**కాకినాడ, మేజర్ న్యూస్ :** గన్నులు చూపించి బెదిరించి భయపెట్టి కాకినాడ సెజ్, సీపోర్టులను వాటాలుగా విభజించి మాజీ సీఎం వైఎస్ జగన్ తన బినామీలకు ధారాదత్తం చేసి రైతులకు అన్యాయం చేశారని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ అప్పటి వైసీపీ పాలనపై విరుచుకుపడ్డారు. సెజ్ కోసం సేకరించిన సుమారు 2000 ఎకరాల డీనోటిఫికేషన్ భూమిలో 14 ఎకరాల భూమిని అప్పటి మంత్రి, తుని ఎమ్మెల్యే దాడిశెట్టి రాజా కొనుగోలు చేసింది వాస్తవం కాదా అని వర్మ ప్రశ్నించారు. తమ టీడీపీ ప్రభుత్వం రైతులకు పెట్టేదే గాని వారిని దోచుకునేది కాదని వారిపై మండిపడ్డారు.గురువారం కాకినాడలోని జిల్లా టీడీపీ కార్యాలయంలో కాకినాడ సెజ్, సీపోర్ట్ గురించి తమ కూటమి ప్రభుత్వంపై వైసీపీ నేతలు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ఆయన ఖండించారు. తమ ప్రభుత్వం రైతులకు ఏ విధంగా న్యాయం చేసిందో, చేయనుందో తెలియజేసేందుకు వైసీపీ నేతలైన దాడిశెట్టి రాజా, వంగా గీత, కురసాల కన్నబాబులకు ఛాలెంజ్ చేశానని అయినా వారు దాన్ని స్వీకరించలేదన్నారు. సెజ్ రైతులకు ఎకరాకి 10 లక్షలు పరిహారం ఇస్తే చాలని అప్పటి మంత్రి రాజా సమక్షంలో జీవోను రిలీజ్ చేశారని ఇప్పుడు దానిపై ఆయన గగ్గోలు పెట్టడం ఏంటంటూ ప్రశ్నించారు. సెజ్ రైతుల భూములను దాడిశెట్టి లాంటివారు చాలామంది దోచుకున్నారని వారందరినీ వెలికి తీస్తానని వర్మ చెప్పారు. యనమల మంత్రిగాను తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు అమ్మిన భూములకు సుమారుగా 8వేల ఎకరాలకు గాను 160 కోట్లు ఇచ్చిన ఘనత అప్పటి సీఎం చంద్రబాబు అని చెప్పారు. టీడీపీ, చంద్రబాబు ఎల్లప్పుడు రైతుల పక్షపాతిగా ఉంటామని, త్వరలోనే రైతులకు పరిహారం ఇచ్చేందుకు కమిటీ ఏర్పాటు చేసి దోషులను శిక్షించి రైతులకు న్యాయం చేస్తామన్నారు. అలాగే అరవిందో కాలుష్యం నుంచి మత్స్యకారులను ఆదుకుంటామని చెప్పారు. సెజ్, సీపోర్ట్ ఏ విధంగా జగన్ రెడ్డి అండ్ గ్యాంగ్ దక్కించుకున్నారో తాను చెప్పేందుకు వర్మ సిద్ధమన్నారు. ఐదేళ్లు మంత్రిగా రాజా నిద్రపోయి నేడు రైతులపై కపట ప్రేమ, కన్నీళ్లు కార్చడం రైతులు గ్రహించాలని చెప్పారు. తమ టిడిపి ప్రభుత్వం పై తప్పుడు ప్రచారం ఆపాలని లేనిపక్షంలో ఇంకా ఎంతమంది బినామీ దారులు రైతుల భూములు లాక్కున్నారో బహిర్గతం చేస్తానని వర్మ హెచ్చరించారు. ఈ సమావేశంలో పట్టభద్రుడు ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం, టీడీపీ నాయకులు సత్యానంద రెడ్డి, సూరిబాబు, దావీదు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ అంతరాయం వినియోగదారులు గమనించాలి



**పెరవలి, మేజర్ న్యూస్ :** డిసెంబర్ 13 వ తారీకు అనగా శుక్రవారం పెరవలి మండలంలోని 33/11 కె.వి విద్యుత్ ఉపకేంద్రం నందు పెరవలి మండలం లోని ముక్కామల మరియు కాకరపర్రు ఫీడెర్ల ట్రీ కటింగ్ పనుల నిమిత్తం, ముక్కమల ,కాకరపర్రు గ్రామాలకు ఉదయం 09:00 గంటల నుండి మధ్యాహ్నం 13.00 గంటల వరకు విద్యుత్ సరఫరా అంతరాయం కలుగును, కావున వ్యవసాయ విద్యుత్ సరఫరాను ఉదయం 04.00 గంటల నుండి ఉదయం 09 :00 గంటల వరకుమరియు మధ్యాహ్నం 03.00 గంటలనుండి సాయంత్రం 06:00 గంటలవరకు విద్యుత్ ఇవ్వబడును.కావున వినియోగదారులు అందరూ సహకరించవలసిందిగా ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు ఆపరేషన్, నిడదవోలు నారాయణ అప్పారావు కోరారు.

## సంక్రాంతిలోపే పల్లె పండుగ పనులు పూర్తి

**– పంచాయతీరాజ్ అధికారుల పర్యవేక్షణలో శరవేగంగా పనుల నిర్వహణ**



**పెద్దాపురం రూరల్, మేజర్‌న్యూస్ :** గ్రామాలలో సిసి రోడ్ల నిర్మాణంలో భాగంగా ప్రభుత్వం చేపట్టిన పల్లె పండుగ కార్యక్రమాలను జిల్లా కలెక్టర్, పంచాయతీరాజ్ ఎస్ఇ ఎ.వి. శ్రీని వాసరావు, ఇఇ మల్లిఖార్జునరావు ఆదేశాల మేరకు డిఇఇ రామకృష్ణయ్య పర్యవేక్షణలో పిఆర్ ఏఇఇ శ్రీనివాస రావు ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగలోగా పనులు వేగంగా జరుగుతు న్నాయి. ఈ సందర్భంగా పి.ఆర్ ఏఇఇ శ్రీనివాసరావు తెలుపుతూ పెద్దాపురం నియోజకవర్గంలో సామర్లకోట మండలంలో 15 పనులు, పెద్దాపురం మండలంలో 15 పనులు శరవేగంగా రహదారుల నిర్మాణాలు జెఇ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరుగుతున్నాయి. వీటిలో పెద్దాపురం మండల పరిధిలో దివిలి, కాంద్రకోట, జె.తిమ్మాపురం, ఆనూరు, ఆర్.బి.పట్నం, చదలాడ, గోరింట, వడ్లమూరు, తిరుపతి గ్రామాలలో రూ.5 కోట్ల 20 లక్షలతో ఈ రహదారుల నిర్మాణాలు, సిసి డ్రైన్లు, రోడ్లు నిర్మిస్తున్నామని, అలాగే సామర్లకోట మండలంలో అచ్చంపేట, పనసపాడు, నవర, చంద్రంపాలెం, హుస్సేన్‌పురం, వేట్లపాలెం, పెదబ్రహ్మదేవం, మాధవ పట్నం, పవర, గ్రామాలలో రూ.4 కోట్ల 80 లక్షలతో సిసి డ్రైన్లు, రోడ్లు నిర్మించడం జరుగుతుందని, ఈ పనులను సంక్రాంతి లోపు పూర్తి చేయడం జరుగుతుందని ఏఇఇ శ్రీనివాసరావు తెలిపారు. సిసి రహదారులు, డ్రైన్లు పనులకు సంబంధించి వేట్లపాలెం, ఆనూరు, చదలాడ, గ్రామాలలో వందశాతం పనులు పూర్తి అయ్యాయని, మిగిలిన పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఏఇఇ శ్రీనివాసరావు తెలిపారు. ఈ పనుల పురోగతిపై ఎప్పటికప్పుడు ఉన్నతాధికారుల పర్యవేక్షణ ఉంటుందని, నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ ఈ పనులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆయన వెంట పి.ఆర్.టెక్నికల్ అసిస్టెంట్ బండారు మణికంఠ, సచివాలయ ఇంజనిరింగ్ అసిస్టెంట్లు, తదితరులు ఉన్నారు.

## ఏలేశ్వరం మండలంలో భాజపా నియామకాలు



**ఏలేశ్వరం, మేజర్ న్యూస్ :** ఏలేశ్వరం రూరల్ మండలఅధ్యక్షులు కూరాకుల రాజా అధ్యక్షతన జడ్డంగి అన్నవరం మరియు తూర్పులక్ష్మీపురం భారతీయ జనతా పార్టీ 6వ బూత్ అధ్యక్షుణ్ణిని యామకం జరిగింది.ఈ నియామకాల్లో భాగంగా జడ్డంగి అన్నవరం 6 నెంబర్ బూత్ కు అధ్యక్షులుగా జంగారెడ్డి వీరభద్రరావుని మరియు తూర్పు లక్ష్మిపురం గ్రామంలో 8వ బూత్ అధ్యక్షునిగా మీసాల.వీరాబాబుని 9వ బూత్ అధ్యక్షునిగా పతివాడ వెంకటేశ్వరరావు లను అధికారికంగా నియమించడం జరిగింది. ముఖ్య అతిథిగా కాకినాడ జిల్లా ఉపాధ్యక్షులు ఉమ్మిడి వెంకట్రావుపాల్గొ న్నారు. రూరల్ మండలం రిటర్నింగ్ ఆఫీసర్, ఏఆర్ఓ ఊటా.వీరబాబు సమక్షంలో నియామపకం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గీతా జయంతి



కాకినాడ, మేజర్ న్యూస్ : గీతా జయంతి సందర్భంగా పిఠాపురం జగ్గయ్య చెరువులో ఉన్న శ్రీ కోదండరామస్వామి ఆలయంలో భక్తుల విశేష దీపోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు మైలవరపు జోగారావు ఆధ్వర్యంలో ఈ పూజలు జరిగాయి. కార్తీక దీపోత్సవ తరహాలో దీపాలు వెలిగించి కృష్ణ భగవాన్ పూజలు చేశారు. జ్ఞాన కాంతులద్వారా భగవంతుడిని మనం దర్శించుకోవచ్చని జోగారావు అన్నారు. భగవద్గీత మన నిత్యజీవితంలో ఎంతో అవసరమని, అదేవిధంగా జ్ఞానానికి జ్యోతి అవసరమన్నారు. కార్యక్రమంలో పిల్లా వరలక్ష్మి సహరి పల్లి గంగాభవాని బి.నాగమణి ఉప్పుల ఉమా వేలూరి లక్ష్మీ శ్రీదేవి, అమ్మాజీ నాగమణి, ఏ.వెంకటలక్ష్మి, ఏ.నాగ శివ దుర్గ, దాడి అరుణాదేవి, దాడి చందు ప్రియ, డాక్టర్ తిరుపతి శ్రీనివాస్, మైలవరపు శ్రీనివాసాచార్యులు, పద్మావతి, మైలవరపు రమణ, నవ్య కృష్ణ ప్రియ తోపాటు పలువురు పాల్గొన్నారు.

# అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతిని ఆత్మార్పణ దినంగా పాటించాలి

**– జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి**

**కాకినాడ, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల ననుసరించి, జిల్లా, మండల, గ్రామ, నియోజకవర్గాల స్థాయిలో ఈ నెల 15వ తేదీన అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతిని ఆత్మార్పణ దినంగా పాటించాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి ప్రభుత్వ శాఖల అధికారులను కోరారు. ఇందులో భాగంగా అన్ని కార్యాలయాలలో అమరజీవి పొట్టి శ్రీరామలు విగ్రహాలు, చిత్రపటాలకు పులమాలలు అలంకరించి ఆయన నిరుపమాన త్యాగ నిరతికి కృతజ్ఞతాపూర్వకంగా వినమ్ర నివాళులు అర్పించాలని తెలిపారు.

అలాగే పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్, వక్తృత్వ పోటీలు నిర్వహించాలని సూచించారు. జిల్లా బిసి సంక్షేమం, సాధికరత అధికారి, డిఈఓ, ఇంటర్మీడియేట్ విద్యాధికారి, కళాశాల విద్య ప్రాంతీయ సంచాలకులు, జడ్పి సిఈఓ, మున్సిపల్ కమీషనర్లు ఈ కార్యక్రమాలను సముచిత రీతిలో నిర్వహించేందుకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.

# గిడ్డి ఈశ్వరి ఆదివాసుల మీద కేసులు పెట్టడితే సహించేది లేదు

**– ఆదివాసీ జెఎసి చింతూరు మండల కమిటీ ఖండన**

**చింతూరు, మేజర్ న్యూస్ :** పాడేరు మాజీ శాసనసభ్యురాలు గిడ్డి ఈశ్వరి ఆదివాసుల ప్రతినిదా లేక ఆదివాసేతరుల ప్రతినిదా అని ఆదివాసీ జెఎసి చింతూరు డివిజన్ చైర్మన్ జల్లి నరేష్ ప్రశ్నించారు. చింతూరులో శీలం తమ్మయ్య అధ్యక్షతన జరిగిన మండల కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆదివాసుల గొంతుక ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ జెఎసిపై కేసులు పెట్టి భయపెట్టాలనుకోవడం ఆమె భ్రమ అని ఎద్దేవ చేసారు. ఎన్నికలు సమయంలో మాత్రమే తాము ఎస్టీలమని చెప్పుకుని పదవిలోకి వచ్చి ఏజేన్సి చట్టాలకు విఘాతం కలిగిస్తున్న నాన్ ట్రైబల్స్ కు వత్తాసు పలకదమేమిటని, ఇటువంటివారిని ఎట్టిపరిస్థితుల్లో సహించబోమని ఆగ్రహం వ్యక్తంచేశారు. అలాగే తన వ్యవహార శైలిపై తెలుగుదేశం పార్టీ అధిష్టానానికి పిర్యాదు చేయనున్నట్టు ఆదివాసీ జెఎసి తెలిపారు. ఈమే ద్రోహపురిత చర్యలపై పిర్యాదులతో సరిపెట్టుకోకుండా, ప్రజల వద్దకు తీసుకువెళ్ళి ఎండగడతామన్నారు. గిడ్డి ఈశ్వరి పాడేరులో రోడ్డుకు ఇరువైపులా నాన్ ట్రైబల్స్ చేపట్టిన అక్రమ నిర్మాణాలను కాపాడడం కోసమని, హుటా హుటిన అమరావతికి పగేత్తడం సిగ్గుచేటని, నాన్ ట్రైబల్స్ ను వెనకేసుకొస్తున్న విధానం చూస్తుంటే ఆమే ఆదివాసులకు ఎంత ద్రోహం చేస్తుందో అర్థమవుతుందని ఆగ్రహం వ్యక్తంచేశారు. పాడేరు, అరుకులోయ, రంపచోడవరం ప్రాంతాలలో జాతీయ రహదారి నిర్మాణం వలన భూములు కోల్పోయిన ఆదివాసుల కోసం గాని, 1/70 చట్టం, జివో 3 రద్దు విషయంలో గిడ్డి ఈశ్వరి ఒక్కమాట మాట్లాడిన దాఖలాలు చూడలేదని, నాన్ ట్రైబల్స్‌కు ఏదో అన్యాయం జరిగిపోయినట్టు తెగ భాదపదిపోతున్నారని అన్నారు. నిజంగానే ఆదివాసుల సమస్యల కోసం అమరావతి వెళ్లి ఉంటే అందరం సంతోషించే వాళ్ళమని, ఈమెకు జాతీయ రహదారి నిర్మాణంతో భూములు కోల్పోయిన ఆదివాసులు భాధితులుగా కనిపించాకపోవడం విడ్డూరంగా ఉందని విస్మయం వ్యక్తంచేశారు. ఆదివాసి ప్రతినిదినన్న కనీస బాద్యతను కూడా విస్మరించిన ఈమే ప్రజలపై పెత్తనం ఏమిటని, చట్ట సభలలో షెడ్యూల్డ్ ప్రాంత చట్టాల పరిరక్షణకు కృషి చేయవలసి ఉండగా, 1/70 భూ బదలాయింపు నిషేద చట్టానికి విరుద్దంగా నాన్ ట్రైబల్ కు తన లాడ్జిలో వాట రాసి ఇవ్వడం ద్రోహపురితమైన చర్య అని తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. నాన్ ట్రైబల్స్‌కు ఊడిగం చేసే గిడ్డి ఈశ్వరి లాంటి కుటిల రాజకీయ నాయకులు చేస్తున్న ఆదివాసీ వ్యతిరేక చర్యలను ప్రశ్నించాలని, ఇటువంటివారిని ఆదివాసులు తమ ప్రతినిదులుగా చట్ట సభలకు పంపితే, రేపటిరోజున ఆదివాసి చట్టాలు, రిజర్వేషన్లు రద్దుకావడం తద్యమని, పోలవరం, బాక్సైట్ తవ్వకాలు, 1/70 భూ బదలాయింపు నిషేద చట్టం, ఐదో షెడ్యూల్డ్ సవరణలపై ఉమ్మడి శాసనసభలో ఇదే జరిగిందని హెచ్చరించారు. ఆదివాసే తరులకు వత్తాసుపలికే గిడ్డి ఈశ్వరి లాంటి ఆదివాసి వ్యతిరేకులకు పదవులు కట్టబెడితే ఆదివాసుల పక్షాన ఉండే అవకాశమే లేదని, ఇటువంటి ద్రోహులను రాజకీయల నుండి శాశ్వతంగా తరిమికొట్ట కపోతే భవిష్యత్తులో ఆదివాసులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని, ఇటువంటి వారి చర్యలను ఆదివాసి జెఎసి సహించబోదని స్పష్టం చేసారు. ఆదివాసీ జెఎసి జిల్లా కన్వీనర్ రామారావు దొర సోషల్ మీడియా ద్వారా అనుచితమైన, వ్యక్తిగత విమర్శలు చేయలేదని, గిడ్డి ఈశ్వరి ఆదివాసీ ప్రజా ప్రతినిదిగా ఆదివాసులకు చేస్తున్న ద్రోహపూరిత చర్యలు గురించి మీడియా ముందు పెట్టారని, తన నిజస్వరూపం బయట పడేసరికి కేసులతో బయపెట్టాలని చూస్తున్నారని ఎద్దేవాచేశారు. ఇకనైనా తన అహంకారాన్ని విడనాడి తాను చేసిన తప్పిదాలను సరిచేసుకుని ఆదివాసుల పక్షాన ఉండాలని, అలాకాకుండా తనను గద్దెనెక్కించిన ఆదివాసులపై యజమాయిసి చేయాలనీ చూస్తే రాజకీయ సన్యాసం తప్పదని హెచ్చరించారు.



# 14న నీటి సంఘం ఎన్నికలు

**– తాహ సిల్దార్ సత్యనారాయణ**



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్:** మండలంలోని జల వనరుల క్రింద 11 నీటి సంఘాలకు ఈ నెల 14న ఎన్నికలు నిర్వహించనున్నట్లు స్థానిక తహసిల్దార్ అల్లు సత్యనారాయణ తెలిపారు. 11 నీటి సంఘాలకు చెంది పోలింగ్ ఏర్పాటు పూర్తి చేసినట్లు ఆయన తెలిపారు. ఈ మేరకు ఎంపీడీవో కార్యాలయం, ఆయా గ్రామసచివాలయాల్లో నోటిఫికేషన్లు జారీ చేయడం జరిగిందన్నారు. మండలంలో పాల కాలువ రిజర్వాయర్కు చెంది జడ్డంగి గ్రామ సచివాలయం, మడేరు రిజర్వాయర్కు చెంది జడ్పీహెచ్ స్కూల్, ఉల్లాకలపాడు రిజర్వాయర్కు చెంది ఎంపీపీ స్కూల్,వట్టిగడ్డ రిజిర్వాయర్ నిమిత్తం ఎంపీడీవో కార్యాలయం, గింజర్తి రిజర్వాయర్ నిమిత్తం వట్టిగడ్ ఎంపీపి స్కూల్, కొండపల్లి రిజర్వాయర్ నిమిత్తం ఎంపీపీ పాఠశాల,ఎం ఎఎల్ ట్యాంక్ నిమిత్తం అమ్మిరేకుల ఎంపీపీ స్కూల్, మంగళ గడ్డ రిజర్వాయర్కు సింగంపల్లి ఎంపీ పి స్కూల్, మాలకొండమ్మ వాగు రిజర్వాయర్ కు శరభవరం ఎంపీపీ స్కూల,వొకుర్తి రిజర్వాయర్ కు వొకుర్తి ఎంపీపీ స్కూల్,కోళ్లగడ్డగుమ్ము కు కె.లింగంపర్తి పాఠశాలలో ఎన్నికలు నిర్వహించను నట్లు ఆయన తెలిపారు.11 నీటి సంఘాలకు 6203మంది రైతు ఓటర్లు ఉన్నట్లు 14న ఉదయం 8గంటల నుండి రైతులు తమ ఓటు హక్కు వినయోగించు కోవాల్సిందిగా తహసీల్దార్ సత్యనారాయణ,జె ఈ హరి తెలిపారు.

## జిల్లాలో తొలిరోజు 23 రెవిన్యూ సదస్సులు నిర్వహించాం


**– జెసి చిన్న రాముడు**




**కోరుకొండ, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం రైతుల, ప్రజల భూసమస్య ల నిర్ణీత కాలంలో పరిష్కారం అయ్యే విధంగా రెవిన్యూ సదస్సులను నిర్వహిస్తున్నట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు తెలియ చేశారు. గురువారం కోరుకొండ మండలం దోసకాయపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన రెవిన్యూ సదస్సుకు ఆర్డీవో ఆర్ కృష్ణ నాయక్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జెసి చిన్న రాముడు మాట్లాడుతూ, ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను అనుసరించి జిల్లా వ్యాప్తంగా 272 రెవెన్యు గ్రామ పంచాయతీల పరిధిలో డిసెంబర్ 12 నుంచి జనవరి 8 వ తేదీ వరకు గ్రామ స్థాయిలో రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతోందని అన్నారు. తొలిరోజు జిల్లాలో 23 గ్రామ రెవెన్యూ సదస్సులను నిర్వహించి ప్రజలు, రైతుల నుంచి 386 అర్జీలను స్వీకరించడం జరిగిందన్నారు. రాజమండ్రీ డివిజన్ లో 149, కొవ్వూరు డివిజన్ లో 237 అర్జీలు స్వీకరించినట్లు తెలియ చేశారు. ప్రతి అర్జిని 33 రోజుల్లోగా పరిష్కారం లభిస్తుందని చిన్న రాముడు తెలియ చేశారు. ఆర్డీవో ఆర్ కృష్ణ నాయక్ మాట్లాడుతూ, రెవిన్యూ సదస్సులో పరిష్కారం కోసం ఇచ్చే అర్జీ దారులు అధికారులకి తగిన పత్రాలు అందచేయ్యాల్సి ఉంటుందన్నారు. భూ సంబంధ సమస్యల పరిష్కార విధానంలో రెవిన్యూ సదస్సులు చక్కటి వేదిక అని పేర్కొన్నారు. ఈరోజు మండల పరిధిలో ఒక రెవిన్యూ సదస్సు నిర్వహించినట్లు అందులో 21 మంది అర్జీ అందచేశారన్నారు. జిల్లా, డివిజన్ పరిధిలో సమస్య పరిష్కారం కోసం చాలా మంది తమను కలసి ఆర్మీ ఇవ్వడం జరుగుతోందని, మండల కేంద్రంలో అర్జీలు ఇవ్వడం ద్వారా వాటి పరిష్కారం కోసం తగిన విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, రెవిన్యూ సిబ్బంది , రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

## పిఠాపురంలో... మందు బాబులు హల్చల్


**– హాస్టల్ విద్యార్థులపై దాడిచేసి డబ్బులు వసూలు చేసిన మందు బాబులు**
**– కేసు నమోదు చేసి కటకటాల వెనక్కి నెట్టిన పోలీసులు**




**పిఠాపురం, మేజర్ న్యూస్ :** హాస్టల్ విద్యార్థులపై మందుబాబులు దాడి చేసి డబ్బులు వసూలు చేసిన ఘటన పిఠాపురం పట్టణంలో చోటుచేసుకుంది. సదరు మందు బాబులపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరిచినట్లు పిఠాపురం పట్టణ పోలీసులు పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. ది. 9 డిసెంబర్ 2024 తేదీ రాత్రి 11:30 గంటల సమయంలో పిఠాపురం పట్టణంలో గల సోషల్ వెల్ఫేర్ బాయ్స్ హాస్టల్ నందు... రథాల పేటకు చెందినటువంటి పూడి గంగాధర్ అలియాస్ బాలు మరియు అతని స్నేహితుడైన కుమారపురం గ్రామానికి చెందిన గుబ్బల దయానంద పాల్ అను ఇద్దరు మద్యం సేవించారని, వారికి ఇంకా డబ్బులు అవసరమై సదరు హాస్టల్ గోడ వెనకవైపు నుండి దూకి లోపలికి వెళ్లి 8,9 మరియు10 తరగతి విద్యార్థుల వసతి గృహాల్లోకి వెళ్లి, వాళ్లందర్నీ భయభ్రాంతులకు గురి చేశారని తెలిపారు. బీరు బాటిళ్లు పగలగొట్టి వాటితో పొడిచి చంపుతానని బెదిరించి వాళ్ళ వద్ద ఉన్న డబ్బులు పూర్తిగా ఇవ్వమని పిల్లలందరి దగ్గర సుమారు 540/– రూపాయలు వసూలు చేసుకుని అక్కడి నుండి పరారయ్యారని పేర్కొన్నారు. జరిగిన సంఘటనపై సదరు హాస్టల్ వార్డెన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పిఠాపురం పట్టణ పోలీస్ స్టేషన్ నందు క్రైమ్ నెంబర్ 249/2024 కేసు నమోదు చేసి త్వరితగతన విచారణ చేపట్టడం జరిగిందని, పిల్లలను భయపెట్టి వాళ్ళని చంపుతామని బెదిరించి డబ్బులు ఇవ్వని పక్షంలో వారిని చేతులతో కాళ్లతో కొట్టి వారి వద్ద ఉన్నటువంటి డబ్బులను కాజేసిన నేరంపై... ది. 12 డిసెంబర్ 2024 న సదరు ముద్దాయిని అరెస్టు చేసి రిమాండ్ రిపోర్ట్ ద్వారా కోర్టులో హాజరు పరచడమైనదన్నారు. పట్టణంలోని చెడు నడత నడిచే యువకులకు మద్యం సేవించి అల్లరి చేసి మూకలకు పోలీసువారి నుండి హెచ్చరిక చేస్తున్నామని, పాఠశాలలు, కాలేజీలు, వసతి గృహాల నందు మద్యం సేవించి చట్ట వ్యతిరేక కార్యక్రమాలు మరియు అసాంఘిక కార్యక్రమాలు చేపట్టిన ఎడల వారిపై... చట్టపరమైన కఠినమైన చర్యలు తీసుకుంటామని, రౌడీషీట్లు ఓపెన్ చేస్తామనితెలియజేస్తున్నామన్నారు. ఈ సమావేశంలో పిఠాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ జి. శ్రీనివాస్, పిఠాపురం పట్టణ సబ్ ఇన్స్పెక్టర్ వి. మణి కుమార్ మరియు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# నూరు శాతం రిజర్వేషన్లు ఆదివాసులకు అమలు చేయాలి

**– ఆదివాసి సంక్షేమ పరిషత్ 3898/90**





**చింతూరు, మేజర్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్లో చింతూరు రెవిన్యూ డివిజన్ నందు ఆదివాసి సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో నడుస్తున్న రిలే నిరాహార దీక్షలు మూడోరోజు చేరుకున్నాయి. ఈ సందర్భంగా ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు బంగారు వెంకటేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్ర అదిమ తెగలు, (కోయ, కొండ రెడ్డి , చెంచు, దుర్వా,నాయక్ పోడు, కుయి, సవర, భగత, కో లామి కొండ దొర), జాతి భాష సంస్కృతి సాంప్రదాయాలు ఆచారాలు, మరియు అలవాట్లు గిరిజనేతర సమాజం కంటే భిన్నమైనవి అందుచేతన రాష్ట్ర ప్రభుత్వాలు వెనుకబడిన ఆదివాసి ప్రజల సంక్షేమం కొరకు విద్యా వైద్య సామాజిక రాజకీయ ఆర్థిక రంగాలలో అభివృద్ధి కొరకు భారత రాజ్యాంగంలో కొన్ని హక్కులు కల్పించబడ్డాయి అన్నారు. అభివృద్ధి చెందిన గిరిజనేతర సమాజం ఆదివాసుల మనోవేదనను అర్థం చేసుకోవాలన్నారు. 1950 స్వాతంత్రానికి పూర్వం స్వతంత్రం పొందిన తర్వాత ఆదివాసుల వెనకబాటుతనాన్ని పరిగణలోకి తీసుకోవాలన్నారు. ఆదివాసులు ఉపాధ్యాయ, ఫారెస్ట్ పోలీస్, రెవిన్యూ మెడికల్ మరియు ఇతర శాఖలలో, గ్రూప్–1,2, ఆల్ ఇండియా సర్వీసెస్‌లో ఉద్యోగాలు చేస్తున్న ఆదివాసులు చాలా తక్కువ మంది కనబడతారన్నారు. ఆదివాసులకు రిజర్వేషన్ వుండాలి, దానికోసం పోరాటం చేసి హక్కు లు సాధించాలి తప్ప దొడ్డిదారిలో హైకోర్టు, సుప్రీం కోర్టులలో కేసులు వేసి అమాయక ఆదివాసుల రిజర్వేషన్ దొంగిలించడం సరైన పద్ధతి కాదని హితవు పలికారు. మా నిధులు మాకే కేటాయించాలి, విద్య వైద్యం, వ్యవసాయ ఉద్యోగాలు ఇతర శాఖలలో షెడ్యూల్ ప్రాంతాల్లో కేటాయిస్తున్న బడ్జెట్ వినియోగిస్తున్న ఐటిడిఎ పైన శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

2024 డీఎస్సీలో తూర్పుగోదావరి పశ్చిమగోదావరి అల్లూరి సీతారామరాజు, మన్యం జిల్లా శ్రీకాకుళం జిల్లాల ఆదివాసులకు ప్రత్యేకమైన చట్టాన్ని తయారు చేసిన తరువాతనే డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అలానే షెడ్యూల్ ప్రాంతంలో పనిచేస్తున్న ఆదివాసి ఎమ్మెల్యేలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వంట వార్పు కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ పూనేం చిన్న వీరభద్రం, పులి వీరయ్య ఉమ్మాల దుర్గారెడ్డి, కె శ్రీను, సోడి రాఘవయ్య, సోడి ప్రసాద్, పాయం లక్ష్మణరావు, పాయం రత్నబాబు, సోడి ముత్తయ్య, మినప నాగేశ్వరరావు, శ్రీనునాయకులు ఎటపాక మండలం నుంచి పోడియం శ్యామల, సవలం వెంకటేష్, టీటీసీ అభ్యర్థులు ఆదివాసి సంక్షేమ పరిషత్ తలపెట్టిన కార్యక్రమానికి మద్దతు ఇచ్చిన అధికారులకు, మీడియా మిత్రులకు, రిలే నిరాహారదీక్షలు పాల్గొన్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు.

# రాజమహేంద్రవరం నుండి ప్రధాన నగరాలకు మరిన్ని విమానాలు ప్రారంభించాలి

**– కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడిని కోరిన కాకినాడ ఎంపీ ఉదయ్ శ్రీనివాస్**





**కాకినాడ, మేజర్ న్యూస్ :** ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాలకు వాణిజ్య రాజధానిగా పేరుగాంచిన రాజమహేంద్రవరం నుండి దేశంలో ప్రధాన నగరాలకు విమాన సర్వీసులు నడిపేందుకు చర్యలు తీసుకోవాలని కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ కోరారు. గురువారం మధురపూడి విమానాశ్రయం నుండి దేశ రాజధాని న్యూఢిల్లీకి ఇండిగో సంస్థ ఏర్పాటుచేసిన కొత్త విమాన సర్వీసు ప్రారంభోత్సవం జరిగింది. కేంద్ర పౌర విమానయానశాఖ మంత్రి కే.రామ్మోహన్ నాయుడు చేతుల మీదుగా జరిగిన ఈ కార్యక్రమానికి ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రధాని మోడీ నేతృత్వంలో ఎన్డీఏ ప్రభుత్వం విమానయాన రంగం అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని తెలిపారు. కార్యక్రమం అనంతరం కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడుతో భేటీ అయిన ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ మధురపూడి నుండి కొత్త విమాన సర్వీసుల ఆవశ్యకతను వివరించారు. ప్రముఖ పుణ్యక్షేత్రాలుగా పేరుగాంచిన తిరుపతి, షిరిడి నగరాలకు వెళ్లేందుకు ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల ప్రజలు విశాఖ విజయవాడకు వెళ్లాల్సి రావడం కష్టతరంగా ఉంటుందని, దీన్ని అధిగమించేందుకు అన్ని రకాల సౌకర్యాలు ఉన్న మధురపూడి విమానాశ్రయం నుండి నేరుగా తిరుపతి, షిరిడి నగరాలకు విమాన సర్వీసులు ప్రారంభించారని కోరారు. దీనిపై మంత్రి రామ్మోహన్ నాయుడు సానుకూలంగా స్పందించినట్టు ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ తెలిపారు.

# ఏజెన్సీ ప్రాంతంలో 'ట్రైకార్' డైరెక్టర్లు పర్యటన





రంపచోడవరం, మేజర్ న్యూస్ : ట్రైకార్ డైరెక్టర్లు బృందం రంపచోడవరం ఏజెన్సీ ప్రాంతంలో గురువారం పర్యటించి, పలు అభివృద్ధి కార్యక్రమాలు పరిశీలించారు. ఈ సందర్భంగా ట్రైకార్ డైరెక్టర్లను రంపచోడవరం ఎస్టీ అసెంబ్లీ నియోజకవర్గం బీజేపీ నాయకులు స్థానిక పిఎంఆర్‌సి వద్ద మర్యాద పూర్వకంగా కలిసారు. ట్రైకార్ డైరెక్టర్స్ కూడా కృష్ణారావు, పువ్వల లావణ్య, అనురాధను కలిసిన వారిలో బీజేపీ రంపచోడవరం అసెంబ్లీ కన్వీనర్ ఈక బుల్లికొండలుదొర, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి సోళ్ళ బొజ్జి రెడ్డి, పార్లమెంట్ కన్వీనర్ బి.వి.భారతి, జిల్లా కార్యదర్శి ఈ.స్వప్న కుమారి, గిరిజన మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కుంజం వెంకటేశ్వర్లు దొర, పార్టీ మండల నాయకులు ఉన్నారు. రంపచోడవరం నియోజకవర్గం పరిధిలో పలు గిరిజన అభివృద్ధి పనులు పరిశీలించడంతోపాటు ఐటీడీఏ కార్యాలయంలో నిర్వహించే సమీక్షా సమావేశంలో పాల్గొనేందుకు వచ్చిన ట్రైకార్ డైరెక్టర్స్‌ను బిజెపి నాయకులు కలిసి శాలువాలతో సన్మానించడం జరిగింది. అనంతరం ఐటీడీఏ కార్యాలయంలో ట్రైకార్ లోన్లు, ఉద్యానవన తోటలు పెంపకం, ప్రోత్సహించడం, ట్రైకార్ నిధులతో గిరిజనులకు ఉపాధి అవకాశాలు కల్పించే విషయంపై చర్చించడం జరిగింది. ఈసందర్భంగా ఏజెన్సీ ప్రాంతంలోని పలు ప్రజా సమస్యలు వారి దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందని బిజెపి నాయకులు పేర్కొన్నారు.

# నెక్కంటి సీ ఫుడ్స్ ఆర్థిక సహాయంతో రెండు రోజులు కంటి వైద్య శిబిరం



**జగ్గంపేట,మేజర్‌న్యూస్ :** జగ్గంపేట మండలం నెక్కంటి సీ ఫుడ్స్ ఆర్థిక సహాయంతో విశాఖపట్నంలో గల శంకర్ ఫౌండేషన్ ద్వారా కాట్రావులపల్లి గ్రామంలో మంగళవారం అనగా రెండు రోజులు కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. బుధవారం రెండు రోజులపాటు మెగా కంటి వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాట్రావులపల్లి గ్రామ పరిసర ప్రాంతల నుండి 1600 మందికి కంటి పరీక్షలు నిర్వహించడం జరిగినది. దానిలో భాగంగా 1400 మందికి వెంటనే కండ్లజోళ్ళు నచ్చిన విధంగా రెండు గంటల సమయంలో తయారుచేసి ఉచితంగా పంపిణీ చేయడం జరిగినది, మిగిలిన 200 మందికి కంటి ఆపరేషన్ నిమిత్తం వైజాగ్ శంకర్ ఫౌండేషన్ ఆసుపత్రికి బస్సుల ద్వారా ఉచితంగా తీసుకువెళ్లడం జరిగినది. అనంతరం ఈ కార్యక్రమంలో కాట్రావులపల్లి గ్రామానికి చెందిన ముసిరెడ్డి నాగేశ్వరరావు వైద్య సిబ్బందికి నెక్కంటి సి ఫుడ్స్ వారికి మరియు శంకర్ ఫౌండేషన్ డాక్టర్లకు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేసుకుంటూ గ్రామ పెద్దల ఆధ్వర్యంలో ఈ ఉచిత శిబిరంలో సేవలందించిన వైద్యలను, సిబ్బందిని, సెక్యూరిటీని నెక్కంటి సీ ఫుడ్ అడ్మిన్ మేనేజర్ గోపీచందనీ, శంకర్ ఫౌండేషన్ మేనేజర్ వేణుగోపాలరావుని ఘనంగా సన్మానించడం జరిగినది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు సుంకర సీతారామయ్య, కంటే రామారావు, వెన్న వీరబాబు దమరుసింగ్ మధు, చంద్రమౌళి పాపయ్య శాస్త్రి, నెక్కంటి రమేష్ సుంకర శ్రీనివాస్, రాయుడు శివప్రసాద్, బిక్కిన శేషగిరిరావు, కంటే దొరబాబు, సూరిమిల్లి సత్తిబాబు, లంక సత్తిరాజు బండి బుజ్జి, షేక్ మొగలావల్లి, కాకరపల్లి కామేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## కాకినాడలో బోల్ట్ సేవలను ప్రారంభించిన స్విగ్గీ

**కాకినాడ, మేజర్ న్యూస్ :** అగ్రగామి ఆన్ డిమాండ్ కన్వీనియెన్స్ ప్లాట్‌ఫారమ్ స్విగ్గీ లిమిటెడ్ కాకినాడ నగరానికి 10 నిమిషాల ఫుడ్ డెలివరీ సర్వీస్ బోల్ట్‌ను గురువారం నుంచి ప్రారంభించింది. ఈ సందర్భంగా స్విగ్గీ ప్రాంతీయ ప్రతినిధి సిద్దార్థ బాకో మాట్లాడుతూ బోల్ట్ ప్రసిద్ధ రెస్టారెంట్‌లు క్యూఎస్‌ఆర్ ల నుండి కేవలం 10 నిమిషాల్లో తాజా త్వరగా తయారు చేయగల ఆహారాన్ని డెలివరీ చేస్తుందన్నారు. స్విగ్గీ దేశవ్యాప్తంగా 400కి పైగా నగరాలకు బోల్ట్‌ను విస్తరించిందని, 40,000 కంటే ఎక్కువ పాల్గొనే రెస్టారెంట్‌ల నుండి 10 లక్షల వస్తువులను డెలివరీ చేస్తోందన్నారు. కాకినాడలోని కస్టమర్లు నగరంలోని 106 రెస్టారెంట్లలోని 12 వంటకాల నుండి 3 వేల వంటకాల నుండి ఎంచుకోవడానికి అవకాశం ఉంటుందని చెప్పారు. బోల్ట్‌లో బర్గర్‌లు, స్నాక్స్, బేకరీ ఐటమ్‌లు, పానీయాలు, స్వీట్లు, ఐస్‌క్రీములు, బ్రేక్‌ఫాస్ట్ ఐటెమ్‌లు మరియు బిర్యానీ వంటి అత్యంత ప్రజాదరణ పొందిన వంటకాల ఎంపిక ఉంది, ఇవి కనీస తయారీ సమయం లేదా ప్యాక్ చేయడానికి సిద్ధంగా ఉన్నాయన్నారు. కస్టమర్లు నాయుడు గారి కుండ బిర్యానీ, బిర్యానీలు మరియు మరిన్ని వంటి ప్రాంతీయ ఇష్టమైన వాటితోపాటు కేఎఫ్సీ, సబ్‌వే, ఫాసోస్, క్యూర్‌ఫుడ్స్ బర్గర్ కింగ్ వంటి ప్రసిద్ధ జాతీయ బ్రాండ్‌ల మిశ్రమాన్ని ఎంచుకోవచ్చునని, కాకినాడలోని కస్టమర్‌లు బిర్యానీలు మరిన్ని, యతిరాజుగారి విందుభోజనం, బేకర్స్ ఇన్–మెయిన్ రోడ్, మహాస్ కిచెన్, మీసాల రాజుగారి మిలిటరీ హోటల్, జయ రెసిడెన్సీ, హైగ్గీ మల్టీక్యూసిన్ రెస్టారెంట్‌తో సహా అనేక టాప్ రెస్టారెంట్‌ల నుండి ఆర్డర్ చేయవచ్చు అన్నారు. కాకినాడలో, బోల్ట్ మొత్తం ఆర్డర్‌లకు 9.27 శాతంకి పైగా సహకారం అందిస్తుందని, నగరంలోని మొత్తం ఆర్డర్లు వేగం కోసం బోల్ట్ రూపొందించబడిందని, స్విగ్గి లిమిటెడ్ బోల్ట్ రుచి, తాజాదనం లేదా నాణ్యతపై రాజీపడకుండా అనేక రకాల వంటకాలను అందిస్తుందని తెలిపారు.

## రామచంద్రపురంలో ఘనంగా మహా అన్న సమారాధన



**కిర్లంపూడి, మేజర్ న్యూస్ :** కిర్లంపూడి మండలం రామచంద్రపురం గ్రామంలో శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి షష్టి మహోత్సవాలు ముగింపు సందర్భంగా ఆలయం వద్ద సర్పంచ్ తుమ్మలపల్లి సాయి గుణశేఖర్ ఆధ్వర్యంలో గురువారం మహా అన్న సమారాధన నిర్వహించారు. జగ్గంపేట నియోజకవర్గ జనసేన ఇన్చార్జి తుమ్మలపల్లి రమేష్, తుమ్మలపల్లి సాయి చందు ఏర్పాట్లను పర్యవేక్షించారు. జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం షష్టి మహోత్సవాలు అనంతరం ఈ మహా అన్న సమారాదాన ఏటా నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, పిఠాపురం జనసేన ఇంచార్జ్ మర్రెడ్డి శ్రీనివాస్,టిడిపి కాకినాడ జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్, కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు, ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్, %ఎబుఝ% చైర్మన్ తుమ్మల బాబు, మేడా గురుదత్త ప్రసాద్ తదితర ప్రముఖులు హాజరై సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని దర్శించుకుని అన్న ప్రసాదం స్వీకరించారు. అదేవిధంగా చుట్టుపక్కల గ్రామాల నుంచి దాదాపు 20వేల మంది పైగా భక్తులు హాజరై అన్న ప్రసాదం స్వీకరించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు చేశారు.

## కామర్స్ ఫెస్ట్-2024 పోస్టర్ విడుదల



**రంపచోడవరం, మేజర్‌న్యూస్ :** రంపచోడవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం 'కామర్స్ ఫెస్ట్–2024' పోస్టర్ విడుదల చేశారు. ఈనెల 19 తేదిన కామర్స్ ఫెస్ట్ నిర్వహణకు సంబంధించి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.వసుధ చేతుల మీదగా పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వసుధ మాట్లాడుతూ కామర్స్ ఫెస్ట్‌లో వివిధ స్టాల్స్ ఏర్పాటు చేస్తున్నామన్నారు.

ఈ అవకాశాన్ని రంపచోడవరం పరిసర ప్రాంతాల్లో చదువుతున్న విద్యార్థులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ డాక్టర్ వసుధ విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో డిగ్రీ కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.